1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | డిసెంబర్ 28, 2024 | www.navatelangana.com

కొనసాగుతున్న ఫ్లోరోసిస్ ఇంటింటి సర్వే



నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం ఫ్లోరోసిస్ ను రూపుమాపేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సారధ్యంలో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల18న ప్రారంభమైన ఫ్లోరోసిస్ ఇంటింటి సర్వే బుధవారం కూడా కొనసాగింది. ఇప్పటి వరకు మండలంలో 18,134 మందికి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి,79 మంది గర్భిణి స్త్రీలలో 20 మందికి మూత్ర నమూనలు సేకరించడం జరిగిందని మండల వైద్యాధికారి దీపక్ తెలిపారు.

రూ.10వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ పరిధిలోని అంగడిపేట గ్రామానికి చెందిన మారగోని సునీత(45) ఆరోగ్యం తో మృతి చెందారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబానికి తన అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్ , గుండూరి జనార్ధన్ , కల్లెట్ల మారయ్య , తదితరులు పాల్గొన్నారు.

సాగర్ సందర్శించిన ఐజీ



నవతెలంగాణ- నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను శుక్రవారం తెలంగాణ ఐజి రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను, గ్యాలరీలను ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని , ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించి ,సాగర్ జలాశయంలో లాంచీలో విహరించారు. రైట్ బ్యాంకులోని ఏపీఆర్జేసీ కళాశాలలో పూర్వ విద్యార్థి కావడంతో ఆ కళాశాలను సందర్శించారు. తాను చదువుకునేటప్పుడు తరగతి గదులను, తను ఆడిన ఆట స్థలాలను, నివాస ప్రాంతాలను సందర్శించి అప్పటి రోజులను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ నాగార్జునసాగర్ వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు సాగర్ ఎస్ ఐ. సంపత్ గౌడ్, పెద్దవూర ఎస్ ఐ వీరబాబు, విజయపురి సౌత్ ఎస్ ఐ. మహమ్మద్ షఫీ తదితరులు ఉన్నారు.

మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు



నవతెలంగాణ-మిర్యాలగూడ

భారత మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అకాల మరణం దేశానికి తీరని లోటని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతదేశ ప్రధానిగా నెహ్రూ తరువాత వరుసగా పదేండ్లు ప్రధానిగా చేసిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కుతుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్న సమయంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పాత్ర ఎనలేనిదన్నారు. ఇలాంటి మహనీయుడిని, ఆర్థికవేత్తను కోల్పోవడం మన దేశానికి, కాంగ్రెస్‌కి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంచం వెంకమ్మ మృతికి వీరేశం నివాళి



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుంచం సోమయ్య మాతృమూర్తి కుంచం వెంకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, కాంగ్రెస్ నాయకులు సామ రవీందర్‌రెడ్డి, గాదగోని కొండయ్య, యాస కరుణాకర్‌రెడ్డి, పొట్ట బత్తుల వెంకటేశం తదితరులున్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

- 30న జిల్లా వ్యాప్తంగా మండలకేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

హోం మంత్రిగా ఉన్న అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం చెరుకు పెద్దులు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్, మెరుగు పెద్దులు మండలంలో అమరులైన అమరవీరులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టి రెండు నిమిషాలు మౌనం పాటించారు.. .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ పై మాట్లాడిన మాటలు మోడీ సమర్థించడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమేనని అన్నారు.పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒకేదేశం ఒకే ఎన్నిక విధానం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న తరుణంలో ఓటింగ్ పరంగా తిప్పి కొట్టడం జరిగిందన్నారు. ఈ విధానం పెడల్ స్ఫూర్తికి విరుద్ధమని, అదే తరుణంలో జెమిలి ఎన్నికలు రావడం వలన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూలి పోవడం ఖాయమని పేర్కొన్నారు .దీనికి నిరసనగా ఈనెల 30న అని మండల, మున్సిపాలిటీ, పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో ఇచ్చిన 6 గ్యారంటీలు మాత్రము ఎక్కడ అమలు కాలేదని రైతు రుణమాఫీ 50శాతం మాత్రమే అమలు అయిందని ఇంకా 50 శాతం పూర్తి కావాల్సిన అవసరం ఉందని రైతు భరోసా ఇవ్వకుంట కాలయాపన చేస్తుందని, చెప్పారు. వ్యవసాయ కూలీలకు 12000, పెన్షన్లు,రేషన్ కార్డులు ఇంకా అనేక వాగ్దానాలు అమలు చేయడంతో మూసి ప్రక్షాళన, మూసీ సుందరీకరణ పేరుతో ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులో నీళ్లు ఉండాలంటే డిండి ఎత్తిపోతల పథకం నీళ్లు నిల్వ ఉండాలని, ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా 800 గ్రామాలకు తాగు నీరు అందించాల్సిన అవసరముందన్నారు. దీనికి రెండు పంపులు సరిపోవని అదనంగా మరొక పంపు బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి,మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి, కట్ట రామచంద్రం, భగవంత రెడ్డి, ముప్పిడి సత్యం, బొల్లెద్దు సైదులు ,తదితరులు పాల్గొన్నారు



18వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం 18వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరై టీఎన్జీవో నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి శేఖర్ రెడ్డి రాజు,తెలంగాణ ఉద్యమకారులు టిటిఎఫ్ నాయకులు కే ప్రభాకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పూర్వ అధ్యక్షులు ఎడ్ల సైదులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ క్రాంతికుమార్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ సావిత్రి పాండు నాయక్ రహీం , నాగయ్య ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, లలిత రమేష్ కుమార్ గౌరవ సలహాదారులు కే కొండయ్య నిరంజన్ లింగయ్య యాదగిరి, ఓకే సలహాదారు నీలాంబరి వసంత, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజుల కార్యనిర్వాహ అధ్యక్షులు కొండ చంద్రశేఖర్,కోశాధికారి పుష్పలత, ప్రచార కార్యదర్శి చెందపాక నాగరాజు రవి సాయిలు, మైఈజ్ ఖాన్ పరమేష్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో బస్సుల సంఖ్య పెంచాలి

- ప్రతి గ్రామానికీ బస్సు సౌకర్యం కల్పించాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా లో బస్సుల సంఖ్య పెంచాలని, ప్రతి గ్రామానికీ బస్సు నడపాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బస్టాండ్‌లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నామన్నారు. అలాగే జిల్లా లోని ప్రతి గ్రామాల్లోకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ,గర్భిణలుఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మునుగోడు ప్రాంతాల్లో బస్ ప్రయాణం అసౌకర్యంగా ఉందని,నల్గొండ నుండి వయా తాటికల్ బస్సు నడపాలని కోరారు. నల్లగొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ, జిట్ట సరోజ, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, ఎస్కే సుల్తానా, జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి ,జంజీరాల ఉమా పాల్గొన్నారు.

అర్ధాకలితో పంచాయతీ కార్మికులు







కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

గ్రామపంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు రాక అర్ధాకలితో అలమటిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలని లికుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జేఏసీ డిసెంబర్ 27 28 తేదీల్లో టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి నల్లగొండ మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చేదే అతి తక్కువ వేతనం ఈ వేతనం నెలల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల కార్మికులు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న సిబ్బంది అత్యధికులు దళిత బహుజనులేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని పేస్కేల్ అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ అమలు చేయడంలేదన్నారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోలే సత్యనారాయణలి మాట్లాడుతూ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్ యూనియన్ జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు దున్న అనిల్ కుమార్, బక్కతోళ్ళ రేణుక, పోలే నాగమణి, బోగరి సైదులు, కుడతాల లింగమ్మ, మేకల నరసింహ, పెరిక రాంబాబు, కళావతి, సమీనా, గోరిబి, కాష్మల్ల రవి, శ్రీను, కట్ట నరసింహ, లక్ష్మయ్య, శ్రీకాంత్, వెంకటయ్య, కళ్యాణి, జయమ్మ, భాగ్యమ్మ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ,మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగోని లింగయ్య అన్నారు . శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుతో టోకెన్ సమ్మెలో పాల్గొన్న మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద టోకెన్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ,కారోబార్ బిల్ కలెక్టర్స్ కు ప్రత్యేక హెూదా కల్పించాలని, ఆరోగ్య భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారులు నందిపాటి జలంధర్, పెద్దమ్మ, వంపు యాదయ్య, కొప్పోలు లింగయ్య, ఏర్పుల మోహన్, గోస్కొండ నరసింహ, లక్ష్మయ్య, కొండోజు సత్యనారాయణ, దశరథ, విజయ్,అండాలు, ఎర్ర అరుణ, సంపూర్ణ, పద్మ, లక్ష్మి లలిత తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతన రూ. 26 వేలు నిర్ణయించాలని వారి సమస్యలను పరిష్కరించాలని



ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికులు టోకెన్ సమ్మె నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ, ఉపాధ్యక్షులు గాదెపాక మరియమ్మ, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శి అబ్బనబోయిన వెంకటయ్య, కోశాధికారి గంటపాక రవి, కొమ్ము గణేష్, తుమ్మలపల్లి జయపాల్ రెడ్డి, ఏదుళ్ళ వెంకటయ్య, గుండు అరుణ జిమ్మిలాల్ వంగూరి యాదగిరి, శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు ఏపూరి ఎల్లయ్య, రాపోతు నాగరాజు, రోశయ్య లక్ష్మయ్య సైదమ్మ సులోచన, ఈరమ్మ, సిఐటియు మండల తదితరులు పాల్గొన్నారు.



దామరచర్ల : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మెకు దిగారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన మండలం అధ్యక్షుడు వాడపల్లి శ్రీరాములు ,జిల్లా కమిటీ సభ్యులు జహీర్ , బంటు నాగయ్య, జోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికుల చేత ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఏర్పుల సైదుల, ముంత వెంకటేశ్వర్లు, కార్యదర్శి నాంపల్లి శంకర్ ,ఉపాధ్యక్షులు నాగిళ్ల లక్ష్మణ్, పుష్పలత ,మహేందర్, వెంకటాచారి, మల్లయ్య, చంద్రకళ,యాదయ్య,బిక్షం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రెండవ పిఆర్సి పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నీలకంఠం రాములు,చేతివృత్తుదారుల సంఘం మండల నాయకులు సల్వోజు రామలింగా చారి,గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఊరుపక్క లింగయ్య,పోలేపల్లి రాములు, నల్లవెల్లి యాదయ్య,నక్క నరసింహ,మైలారం నరసింహ,రమావత్ రాజు నాయక్, ఒట్టి పెళ్లి సాయి, నరసింహ, ఏరుకొండ లచ్చయ్య, మాడుగుల శీను, సిలివేరు మహేష్, ఒంపు ముత్తమ్మ, ఎడ్ల రమణ, కలకొండ సుజాత, ఊరు పక్క వెంకటయ్య, పూలే అంజమ్మ, ఐతపాక పద్మ, గ్యారదుర్గమ్మ, కవిత పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



గంజాయి స్వాధీనం.. ఇద్దరిపై కేసు నమోదు



నవతెలంగాణ-కోదాడటౌన్

ఇద్దరు వ్యక్తుల వద్ద నడి 900 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఘటన పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. ఆబ్కారి సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ అధికారుల బృందం పట్టణంలోని బాలాజీ నగర్ శివార్లలో నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను నేరేడుచర్లకు చెందిన మేల్సు మధు, ఇంజమూరు యశ్వంత్‌లను అరెస్ట్ చేసి వారి నుండి 900గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ఐలు గోవర్ధన్, రామకృష్ణ, యాదయ్య, సిబ్బంది అసగర్‌అలీ, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ రావు, సలీమ్, దాసు, రాము, నరేష్, బాలు, జ్యోతి, భవానిలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌కు మండల వాసులు



నవతెలంగాణ-చింతలపాలెం

రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌కి మండల కేంద్రానికి చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి విలేకరులతో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంనుండి నలుగురు కబడ్డీ క్రీడాకారులు జనగాం జిల్లాలో ఈనెల 27వ తారీకు నుంచి 30వ తారీకు వరకు జరగబోయే 50వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ కు జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు మాలావత్ రాముడు, బత్తుల రవితేజ, బాణావత్ సైదులు, షేక్ జావిద్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ఎంపిక కావడం వలన మండలానికి అరుదైన గౌరవం వస్తుందని, వీరికి గ్రామ ప్రజలు, క్లబ్ క్రీడాకారులు అభినందనలు తెలిపారన్నారు.

నెలరోజుల్లో ముగియనున్న కౌన్సిలర్ల పదవీకాలం

- ఇప్పటికే కుంటుపడిన అభివృద్ధి
- ప్రజలకు, పాలనకు ముందున్న సవాళ్లు
- జనవరిలో చివరి కౌన్సిల్ మీటింగ్
- తమ వార్డుల్లో పనుల కోసం కౌన్సిలర్ల ఉరుకులు పరుగులు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో 2020 జనవరి 22న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితంగా 27వ తేదీన కౌన్సిల్ ఏర్పడింది. కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీకాలం జనవరి 27తో ముగియనుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ పాలన పునాదులుగా నిలిచిన కౌన్సిలర్ల ఐదేళ్ల కాలం ముగింపు దశకు చేరుకుంటోంది. ఈ సమయంలో అభివృద్ధి పనుల పురోగతిపై సందేహాలు, ఎన్నికల ప్రచార సన్నాహాలపై రాజకీయ ఉత్కంఠ వాతావరణం చోటు చేసుకునే అవకాశం ఉంది. ఐదేళ్లుగా స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజల కోసం పనిచేసిన కౌన్సిలర్లు త్వరలో అధికారానికి వీడ్కోలు చెప్పబోతున్నారు. పదవీకాలం ముగియడానికి నెల రోజుల మాత్రమే మిగిలి ఉండటంతో స్థానిక పరిపాలనలో అనిశ్చితి ఆవరించే అవకాశం ఉంది. ఐదేళ్లపాటు ప్రజల సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి పునాది వేసిన కౌన్సిలర్లు ఇప్పుడు వీడ్కోలు చెప్పడానికి సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రజలు తమ సమస్యలకు మద్దతు తెలిపే నాయకుల కోసం ఎదురు చూసే అవకాశం ఉండగా... అభివృద్ధి పనుల ఆలస్యం, ప్రత్యక్ష ప్రతినిధుల లేకపోవడం వల్ల పరిపాలనా అంతరాయం ఏర్పడనుందనే భయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. కాగా జనవరి 22, 2020 న మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించి, జనవరి 25 న ఫలితాలు ప్రకటించారు.అనంతరం 27 న కౌన్సిల్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో ఆనాడు బి.ఆర్.యస్ నుండి 24 మంది కౌన్సిలర్లు గెలుపొందగా కాంగ్రెస్ నుండి 15 మంది,బీజేపీ నుంచి ఐదుగురు, ఇండిపెండెంట్ లు నలుగురు గెలుపొందిన విషయం తెల్సిందే. అనంతరం ఆనాడు ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఎవరి అంచనాలకు, ఊహలకు అందని విధంగా జనరల్ స్థానంలో దళిత మహిళా కౌన్సిలర్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఇచ్చి సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. అదేవిధంగా కిందిస్థాయి నుండి వచ్చిన పుట్ట కిషోర్‌ను వైస్ చైర్మెన్‌గా చేశారు. అనంతరం ఆనాడు కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్‌గా గెలిచిన కౌన్సిలర్ల లో కొందరు ఆనాటి అధికార పార్టీ బిఆర్‌యస్‌లో చేరిన విషయం తెల్సిందే.ఇక గత సంవత్సరం క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బి.ఆర్.యస్ లో ఉన్న కొంతమంది కౌన్సిలర్లు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. వెంటనే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల పై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు.కానీ అవిశ్వాసం వీగిపోయిన విషయం తెల్సిందే.ఇక ప్రస్తుత సంవత్సర కాలంలో అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన సాగాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేటను పట్టించుకోక పోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గడిచిన ఎన్నికల్లో లక్షలు ఖర్చు పెట్టి గెలిచిన కౌన్సిలర్లకు ఊహించని విధంగా వచ్చిన కరోనా సమస్యలకు నిలయంగా మారిన నేపథ్యంలో ప్రతి వార్డు కౌన్సిలర్ కూడా స్పందించి వార్డులో చేయూత కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా కూరగాయలు, బియ్యం, నిత్యవసర వస్తువులు అవసరమైన వారికి డబ్బులు ఇలా తోచిన విధంగా కౌన్సిలర్లు సహాయ సహకారాలు అందించినా విషయం తెలిసిందే.అనంతరం బి.ఆర్.యస్ పార్టీ ఉన్న నాలుగు సంవత్సరాల కాలంలో ఆనాడు కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల వార్డులకు నిధులు అంతంతా మాత్రంగానే పెట్టిందనే విమర్శలను ఎదుర్కొంది.ఇక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రస్తుతం సంవత్సరం నుంచి ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారు . ఈ క్రమంలో చివరి కౌన్సిల్ సమావేశంలో తమ వార్డు సమస్యలను అధికారులతో విన్నవించుకోని నిధులు మంజూరు చేయించుకోవాలని మెజార్టీ మంది కౌన్సిలర్లు ఎదురు చూస్తున్నారు. జనవరి మొదటి వారంలో కౌన్సిల్ మీటింగ్ పెట్టె అవకాశం ఉన్నట్లు సమాచారం.ఇదిలావుండగా ఇటివలే అసెంబ్లీలో మున్సిపల్ చట్టసవరణ చేయడంతో చైర్మన్లు, కౌన్సిలర్ల రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది.ఇకపోతే నెల రోజుల్లో కౌన్సిలర్ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో స్థానిక అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపనుందనే ప్రశ్న ఇప్పుడు ముందు కొస్తోంది. మరి ఈ క్రమంలో రాబోయే ఎన్నికల నోటిఫికేషన్ కోసం ప్రజలతో పాటు ఆశావహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

- టీపీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు శుక్రవారం స్థానిక పిల్లలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీమంత్రి, దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ ను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహి స్తోందన్నారు. స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్స హించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూని వర్సిటీని సైతం ఏర్పాటు చేయబో తున్నారన్నారని తెలిపారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన జిల్లా ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలన్నారు.

ఏజీపీగా పదవికి వన్నె తేవాలి



- సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏజీపీగా సమర్థవంతంగా పనిచేసే ఉత్తమ సేవలు అందించాలని ఆ పదవికి వన్నె తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి జట్టా శ్యాం కుమార్ అన్నారు. శుక్రవారం అసిస్టెంట్ ప్లీడర్‌గా బాధ్యతలు శ్రీనివాసులు రేణుకాదేవి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ ప్రభుత్వ శాఖలపై ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి నూతన ఏజీపీ కృషి చేయాలన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలైన కేసులు సంబంధిత అధికారులు చర్చించి సూచనలు సలహాలు పొంది త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నూతనంగా ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసుల రేణుక దేవి మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తన ఏజీపీ నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య జక్కరు నాగేశ్వరరావు న్యాయవాదులు రవికుమార్ కాలువ శ్రీనివాసరావు మూర్తి బొడిగ నరేష్ రమేష్ రాఘవరావు కొట్టు సురేష్ శంకర్ నాయక్ పాలేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-నూతనకల్

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతిపట్ల శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్లలో కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపి ఘన నివాళులర్పించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, మండల నాయకులు ఇమ్మారెడ్డి రాజ బహుదూర్‌రెడ్డి చురకంటి చంద్రారెడ్డి పాల్వాయి నాగరాజు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ బత్తుల నాగమల్లు గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, పెద్దంటి మోహన్ రెడ్డి నాయకులు, భూ రెడ్డి సంజీవరెడ్డి బాణాల మల్లారెడ్డి పంతం వెంకన్న బత్తుల వెంకట నర్సు కూసు వెంకన్న పులుసు రవి, బొల్క సైదులు బత్తిని మురళి, బండపల్లి మహేష్, బొల్క మల్లయ్య, ముల్కలపల్లి గణేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరసన



నవతెలంగాణ-చింతలపాలెం

మేళ్లచెరువు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమం నిర్వహించారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై టోకెన్ సమ్మెకు పిలుపు నిచ్చారని, అందుకు మన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను ఐక్యం చేసి, వారి డిమాండ్లను కోరారు. జీపీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లిం చాలన్నారు. తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మన యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో టెంటు పడటానికి చర్యలు తీసుకోవాలని, కారోబార్, ఇతర పంచాయతీ సిబ్బంది అందరూ కూడా ఈ సమ్మెను ముఖ్యముగా భావించి, రాష్ట్ర ప్రభుత్వానికి మన యూనియన్, జేఏసీ పటిష్టతను తెలియజేస్తూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల మండలనాయకులు మద్దూరు వెంకటరెడ్డి, గుండు సైదులు, అశోక్, నరేష్, ఆదినారాయణ, గ్రామపంచాయతీ వర్కర్స్ వెంక టేశ్వర్లు, ఎం సైదులు, ఉప్పలమ్మ కోటయ్య శీను, కిరణ్, సుధాకర్, భూలక్ష్మి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ వినతి

- ఆర్టీసీ కంట్రోలర్‌కు వినతి



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి నుండి సాయంత్రం 5 గంటల తర్వాత ఉప్పల్, హైదరాబాద్ రూట్లలో బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఏ3 మేరకు బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ తొర్రురు ఆర్టీసీ బస్ డిపో లో ఆర్టీసీ కంట్రోలర్ కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తిరుమలగిరి నుండి హైదరాబాద్ రూట్లో సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు కేవలం రెండు ఎక్స్ ప్రెస్ లు, ఒక సూపర్ డీలక్స్ వస్తున్నాయని గతంలో 20 నిమిషాలకొక బస్సు ఉండేదని బస్సుల కుదింపు వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి దృష్టి కి తీసుకెళ్లామన్నారు. సాయంత్రం మరో 2 బస్సులను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరగా ఆయన ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటు



- సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్,యండి గణేష్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ప్రధాన మంత్రి ప్రపంచంలో నే గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త మన్మోహన్ సింగ్ మరణం దేశం యావత్తును దిగ్భ్రాంతికి గురిచేసిందని సుధా బ్యాంకు చైర్మెన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేశ్ లు అన్నారు. శుక్రవారం స్థానిక సుధా బ్యాంకు ఆవరణలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ఆర్థిక సరళీకృత విధానాలను భారత దేశంలో అనుసరింపజేసి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షింపజేశారని తెలిపారు. కునరిల్లుతున్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి దేశ ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు భువనగిరి భాస్కర్, కక్కిరేణి చంద్రశేఖర్, మేనేజర్లు రవీందర్ రెడ్డి, మాధవి, సైదులు, సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

గొప్ప ఆర్థిక సంస్కర్తను దేశం కోల్పోయింది,
పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కర్తగా దేశానికి చేసిన సేవలు ప్రజలు ఏ నాటికి మరిచిపోలేరని పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం (రెడ్‌హౌస్)లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారని తెలిపారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. భారత మాజీ ప్రధాన మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ కన్నుమూశారు. గురువారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను ఢిల్లీలోని ఎయిమ్స్ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఈ మేరకు తిరుమలగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశం గొప్పనేతను కోల్పోయిందని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఒక ఆర్థికవేత్తగా, అధ్యాపకుడిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, శాగంటి రాములు, మూల అశోక్ రెడ్డి,పేరాల వీరేష్, ధరావత్ జుమ్మిలాల్, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్, ఫతేపురం సుధాకర్, భాస్కర్ నాయక్, దానియేలు, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరుమలగిరి....

కోదాడరూరల్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గ్రంథాలయ కార్యాలయ ఆవరణలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ కార్యక్రమం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా భారతదేశానికి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని సమబావను సంఘాలు, ఉపాధి హామీ పథకాలు తీసుకు వచ్చారని తెలిపారు. ఆర్థిక మంత్రిగా ప్రణాళిక సంఘ నాయకుడిగా ప్రధానమంత్రిగా 10 ఏండ్లుగా పనిచేశారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ హఠాత్ మరణం కలిచి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఈ ర్ల సీతారామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, దేవాలయ కమిటీ చైర్మన్ లు అమరనాయిని వెంకటేశ్వరరావు,ఈర్ల లక్ష్మారెడ్డి, నాయకులు సింగారెడ్డి సుమన్ రెడ్డి, చిట్టా రామిరెడ్డి, ఇర్ల నారపురెడ్డి , కొప్పుల సుభాష్ రెడ్డి, లతీఫ్, బండి చిన్నకోటయ్య, నాగ ప్రసాద్, వట్టికూటి వెంకటేశ్వరరావు, గుంజా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి అమరబోయిన లక్ష్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్..

కోదాడటౌన్: భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావులు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.బి.ఐ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా 2004 నుంచి 2014 వరకు భారత దేశ ప్రధానిగా సుదీర్ఘకాలం సేవలు అందించారని ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలను చేపట్టి దేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. దేశంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ అభివృద్ధికి నిరంతరం వారు కృషి చేశారని వారి సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారాసీతయ్యమున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిడతల శ్రీను,కాంపాటి శ్రీను, దేగ శ్రీధర్ కౌన్సిలర్లు కోటిరెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, నిరంజన్ రెడ్డి, కర్రీ సుబ్బారావు, పెండెం వెంకటేశ్వర్లు, బాగ్దాద్, భాజాన్, దాదావలి, సిలివేరు వెంకటేశ్వర్లు, రాంబాబు, ముస్తఫా, మునీర్, జహీర్, దేవమణి, మోహన్ రావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి కోసం స్థానిక ఉస్మానియా మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు తెలియజేశారు భారత దేశ ఆర్థిక సంస్కరణ కర్తగా ప్రణాళిక సంఘం చైర్మన్‌గా ఆర్బిఐ గవర్నర్‌ల దేశ ప్రధానిగా దేశానికి మనోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.కె సైదా జానీ భాష మౌలానా మదర్ సాహెబ్ సోహెల్ నజీర్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ (క్యాబ్,డ్రైవర్స్,వర్కర్స్) జిల్లా అధ్యక్షునిగాపాపయ్య గౌడ్



నవతెలంగాణ-సూర్యాపేట

ఐఎన్‌టీయూయూసీ (క్యాబ్,డ్రైవర్స్,వర్కర్స్) జిల్లా అధ్యక్షునిగా కాసాని పాపయ్యగౌడ్‌ను నియమించినట్లు టిపిసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయం (రెడ్‌హౌస్)లో జరిగిన కార్యక్రమంలో ఆయన్ని నియమిస్తూ వేనారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కాసాని పాపయ్యగౌడ్ మాట్లా డుతూ తన నియామకానికి కృషి చేసిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి, పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఐఎన్టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరగాని నాగయ్య గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ అబ్దుల్ రోహిం,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు ముజ్జు బాయ్, జంగం మహేష్, కార్యదర్శి కప్పల ఉపేందర్, కోశాధికారి బడుగుల చంద్రశేఖర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ



నవతెలంగాణ-కోదాడరూరల్

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీ ఐ(ఎం) అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమా వేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లో అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా పార్లమెంటులో గల అంబేద్కర్ విగ్రహం పాదాలకు నమస్కారం చేసి క్షమాపణలు కోరి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ కబీర్దాస్, వెంపటి శ్రీనివాస్, జుట్టు కొండ వీరయ్య, సాద కోటే శ్వరరావు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

'బీజేపీ సభ్యత్వాలకు అనూహ్య స్పందన'

నవతెలంగాణ-తిరుమలగిరి

బీజేపీ సభ్యత్వలకు అనూహ్య స్పందన ఉందని సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో ప్రజలు అన్యోన్యంగా స్పందిస్తున్నారని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల అభిమానాన్ని పొందుతున్నాయని తద్వారా బీజేపీలో చేరడానికి ముఖ్యంగా యువతీ యువకులు తీవ్రంగా స్పందిస్తున్నారన్నారు. అనంతరం క్రియాశీలక సభ్యత్వాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కి రాజు యశ్వంత్, మల్లెపాక సాయిబాబా, కాప రవికుమార్, కూరాకుల వెంకన్న, వేల్పుల బంగారు స్వామి, జము రమేష్, భూతం సాగర్, పగిలి శంకర్, మల్యాపురి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఎస్ఐ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మునగాల

న్యూఇయర్ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ముందస్తు హెచ్చరికలు చేశారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆల్కో మిటర్లతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు చేస్తామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రై విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. ద్విచక్ర వాహనాలను రోడ్లపై ఇష్టానుసారంగా నడపరాదని సూచించారు. ఆకతాయిలు హద్దులు మీరి ప్రవర్తిస్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మైనర్ పిల్లలకు బైక్‌లు ఇవ్వరాదని గుర్తుచేశారు. నిబంధనల మేరకే వైన్ దుకాణాలు తెరిచి వుంచాలని చెప్పారు. డిశంబర్ 31రాత్రి పోలీసుల గస్తీని ముమ్మరం చేస్తామని తెలిపారు. పోలీసుల ఆంక్షలను తప్పక పాటించాలన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి



నవతెలంగాణ-రాజాపేట

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం నిరసన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రాజాపేట మండల కేంద్రానికి చెందిన గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్ నాగిర్తి గోపిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి తీరా ప్రభుత్వం ఏర్పాటు చేశాక హామీలను అన్నిటిని తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూరుగు భాగ్యమ్మ , దేవి రాములు నాయక్, పంబ కర్ణాకర్, ఈ కార్యక్రమానికి సంఘీభాముగా మండల పార్టీ అధ్యక్షులు తిరుమలేష్ సంధిలా భాస్కర్‌గౌడ్ ఎమ్మ భాస్కర్, బెడద వీరేశం, ఉప్పలయ్య గౌడ్, గజ్జల రాజు, పంజాలవెంకటేష్ పాల్గొన్నారు.

నూతన షాదీఖానా నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నూతన షాదీఖానాను నిర్మించాలని కోరుతూ శుక్రవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆయన నివాసంలో షాదీఖానా ఛైర్మన్ షేక్ కరీమ్‌లాల్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న షాదీఖానా శిథిలావస్థకు చేరుకొని ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నూతన షాదీఖానా ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, షాదీఖానా మాజీ ఛైర్మన్ ఎజాస్‌పాషా, డైరెక్టర్లు ఖమ్రుద్దీన్, జహీర్, షారుఖ్, ఇబ్రహీమ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

- **సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం డిమాండ్**

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రెండు రోజుల టోకెన్ సమ్మెను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాలను కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి, పదవీ విరమణ రూ.10 లక్షల సౌకర్యం కల్పించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బహుళ పని విధానం



ఆత్మకూర్(ఎం)

గ్రామపంచాయతీ కార్మికులకు అతి ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల మెడపై ఉరితాడు లా మారిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 9500 కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తుంటే ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి, నిర్ణయం తీసుకోకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సమ్మె ప్రారంభం ముందు భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా జీపీ కార్మికులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, మండల అధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య, ఉపాధ్యక్షులు రాగటి శ్రీను, కార్మికులు లక్ష్మయ్య, సైదులు, నరసింహాచారి, రామచంద్రు, లక్ష్మి, యాదమ్మ, లలిత, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే సమ్మెకు సిద్ధమవుతామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టోకెన్ సమ్మె చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు సంవత్సరాల తరబడిగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పారిశుధ్య కార్మికులుగా కారోబార్గా వాటర్ మిలన్‌గా పనిచేస్తున్నారని, ప్రభుత్వాలు మారినా పార్టీలు మారినా జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో చేతులు రావడంలేదని గత ప్రభుత్వం ఆయాంలో అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేస్తామని ఇప్పుడున్న ప్రభుత్వం అసమార్థ ప్రభుత్వమని మీ సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఐడెంటి కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆన్లైన్లో పేరు



భువనగిరి కలెక్టరేట్

లేని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు బొల్లెపల్లి స్వామి నాయకులు ఐలయ్య శంకర్ ఎల్లేష్ కోటిష్ మహేందర్ అనిత పద్మలు పాల్గొన్నారు.

మోటకొండూరు: జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే జనవరిలో నిరవధిక సమ్మెలో పాల్గొంటారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు హెచ్చరించారు. మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలో తమ సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా సిఐటియు మండల కన్వీనర్ వడ్డెబోయిన మహేందర్ గ్రామ పంచాయతీ సంఘం మండల అధ్యక్షులు పరమేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో 63 వేల మంది పైచిలుకు కార్మికులు బడుగు బలహీన వర్గాలకు చెందినవార పనిచేస్తున్నారని వారి సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ వేతనం చెల్లించి వారి శ్రమను దోచుకుంటుందన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి సమస్యలు పరిష్కరించేంతవరకు ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు రేపటి రోజున రెండవ రోజు టోకెన్ సమ్మె జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి బోగారం వీరస్వామి, ఆడెపు ఇస్తారి మారబోయిన అశోక్, క్యాసగల్ల రవి, బైరపాక సర్వయ్య, గంధమల్ల నరసింహ, బొట్ల గణేష్, పల్లె మనెమ్మ, బొట్ల అరుణ, గంధమల్ల భాగ్యమ్మ, తిరుమలమ్మ నరసింహ, యాదయ్య, కృపాకర్, రాములు, చంద్రమ్మ, భద్రమ్మ లక్ష్మి నరసింహ, మైసయ్య, గడ్డం అంజయ్య, బిక్షపతి, కవిత, మార్యమ్మ, ఎల్లమ్మ జంగమ్మ బాబు, వెంకటేష్, సత్తయ్య రాములు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

భుదాన్‌పోచంపల్లి: గత ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు



మోటకొండూరు..

వేతనాలు రాకుంటే కుటుంబాలు ఎలా గడుస్తాయన సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం జరుగుతున్న టోకెన్ సమ్మెలో భాగంగా వారు హాజరై మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతి కార్మికులకు పోచంపల్లి మండల పరిధిలోని గ్రామాలలో ఇప్పటికే పెండింగ్ వేతనాలు రాక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె ప్రారంభం ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించి టోకెన్ ప్రారంభించి మాట్లాడారు. కార్మికుల చేత పెట్టి చేయించుకుంటూ పై కనీస వేతనం ఇవ్వకుండా వారితో పనిచేపించుకుంటున్నారని నేటికీ మూడు నెలల వేతనాలు నాలుగు ఆరు నెలల వేతనాలు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. అలా ఉంటే కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నేడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టోకెన్ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వారి తెలిపారు వీరితోపాటు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు సలీం బాబు స్వామి శంకర్ దుర్గయ్య శారద జయమ్మ గంగయ్య శైలజ తదితర శ్రీశైలం ఇస్తారి తదితర కార్మికులు పాల్గొన్నారు



భూదాన్‌పోచంపల్లి..

చౌటుప్పల్ రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయం దగ్గర శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమూలం నందీశ్వర్ హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ఎంపీఓకు గతంలో ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈనెల 27, 28 టేకెన్ సమ్మె చేస్తున్నామని చెప్పినా కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవరిస్తుందన్నారు., మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పర్మనెంట్



చౌటుప్పల్ రూరల్..

చేయాలని,పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు, బ్లౌజులు, నూనెలు ప్రతి నెల ఇవ్వాలని గతంలో ఎంపీడీవోకు చెప్పడం జరిగిందని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని చెప్పి కూడా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం చేయకపోవడం చాలా బాధాకరంగా ఉన్నదనీ దుమ్మెత్తి పోశారు. అధికారులు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో పెట్టిన మేనిఫెస్టోను గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తానని వాగ్దానం చేసి సంవత్సరకాలం గడిచిన అమలు చేయకపోవడం సోచనీయమని అన్నారు.రేపు చలో కలెక్టరేట్ వరకు ధర్నాలో పాల్గొనాలని,వివిధ సమస్యలపై ముట్టడించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శీను మండల కార్యదర్శి గుడ్డేటి పాపయ్య, మారెమ్మ సుజాత రోడ్ల సుగుణమ్మ నరసింహ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామపంచాయతీ వర్గాలతో కలిసి టోకెన్



బీబీనగర్..

సమ్మెను బీబీనగర్ మండల కేంద్రంలో ప్రారంభించారు. దేశ మాజీ ప్రధాని డాక్టర్ మాన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రం ఆయన మాట్లాడుతూ శనివారం నాడు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను గ్రామపంచాయతీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 60 వేల మంది కార్మికులందరి నీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు పాశం బాలయ్య, సిలివేరు రమేష్, నాయకులు పోచయ్య, బానోతు గోవింద్, మునిగళ్ల స్వామి, ఊట్ల లింగమ్మ ,పొట్ట శోభ, వెంకటమ్మ, జంగమ్మ ,లక్ష్మి ,అండమ్మ, యాదమ్మ ,కిష్టమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా డిమాండ్‌చేశారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండలకమిటీ ఆధ్వర్యంలో టోకెన్ సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు పాషా మద్దతు ప్రకటించి మాట్లాడారు. 34 రోజులు సమ్మె నిర్వహిస్తే వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం మాటలు నీటిమూటలయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా కనీస వేతనం, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేయాలని, జీఓ 51ని సవరించాలని, అర్హులైన కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, కార్మికులందరికి డ్రెస్‌లు, సబ్బులు, చెప్పులు, కొబ్బరినూనె ఇవ్వాలన్నారు. ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి



చౌటుప్పల్..

పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమ్మెలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శ్రీను, మండలకార్యదర్శి గుడ్డేటి పాపయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మహిళా కన్వీనర్ చెక్క ప్రమీల, ఎర్ర పెంటమ్మ, జెర్రిపోతుల నవ్య, బోయ అనసూయ, చెంచల లక్ష్మమ్మ, సాల్వాది కమలమ్మ, రాములు, రామచంద్రం, గణేశ్, బజారు, శ్రీను, యాదయ్య, వెంకన్న, పద్మ పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గ్రామసభల ద్వారానే ఎంపిక చేసి ఇండ్లు లేని నిజమైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్ భువనగిరిలో పార్టీ భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా నర్సింహ హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాల ఎంపిక విషయంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ కమిటీ వేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా తమ కార్యకర్తలతో కమిటీలు వేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలు ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే నాటి ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని ఈ



ప్రభుత్వము కూడా అలాంటి విధానాలు అనుసరించకుండ ప్రజలందర్నీ భాగస్వామ్యులు చేయాలని సూచించారు. భువనగిరి జిల్లాలో కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని ప్రాజెక్టు నుండి చౌటుప్పల వరకు వెళుతున్న కాల్వకు ప్రతి గ్రామంలో తూము ఏర్పాటు చేసి ఆయా గ్రామాల చెరువులను నింపితే ఆయా గ్రామాలలోని రైతాంగానికి సాగునీరుకు ఉపయోగపడుతుందని అన్నారు. భువనగిరి మండల పరిధిలో 10 గ్రామాల గుండా కాల్వ వెళ్తున్నదని ఇప్పటికైనా అధికారులు ఆయా గ్రామాలకు తూములు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. భువనగిరి పట్టణ పరిధిలోని బైపాస్ నుండి వెళ్తున్న జాతీయ రహదారి ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతోపాటు వివిధ గ్రామాలకు వెళ్ళుచున్న ప్రయాణికులు తరచుగా ప్రమాదాలకు రోడ్డు దాటుతూ గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 30, 31 తేదీలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నామని ఈ దీక్షలు ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మండల కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, యాదగిరి, లక్ష్మీనరసయ్యలు పాల్గొన్నారు.

30న నల్లగొండలో సీపీఐ శతజయంతి ఉత్సవాలు

నవ తెలంగాణ-అడ్డ గూడూరు

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామంలో సీపీఐ జిల్లా కమిటి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్ ఎర్రజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ ఏర్పాటు నుండి నేటి వరకు దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి ఎన్నో త్యాగాలు చేసి కార్మిక కర్షక శ్రమజీవుల కొరకు ఎన్నో మహత్తర పోరాటాలు సుదీర్ఘమైన పోరాటాలతో స్వతంత్ర తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్లో పనిచేసింది తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాద్ సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలుకొట్టి భారత యూనియన్ లో విలీనం చేయటంలో ప్రధాన పాత్ర వహించింది అని అన్నారు. సిపిఐపార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30వ తేదీన నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ వెంకటయ్య, సిపిఐ గ్రామ శాఖ నాయకులు ఎడ్ల వెంకటయ్య, చిర్రబోయిన ఆవిలమల్లు, తీగల సైదులు ,చిప్పలపల్లి వంశీ కుమార్, గ్రామస్తులు కొమ్మనబోయిన మధు, తీగల ఉషాన్, బోడ అంజయ్య, బోడ చిన్న వెంకయ్య, ఉప్పుల సైదులు, కడారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో మావురం సత్తయ్య అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజ్, మాజీ వార్డు సభ్యులు గంజి సందీప్ కుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే షరీఫ్, రాంపల్లి అనిల్, మావురం సతీష్, సంఘ రాజ కొండల్ పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి

- **దేశ్‌ముఖి గురుకుల పాఠశాలలో పీడీఎస్‌యూ, పీవైఎల్ సర్వే**

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

తెలంగాణా రాష్ట్రంలోని గురుకులాల్లో రోజుకో విద్యార్థి మరణం కలవర పెడుతున్న తరుణంలో, రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించి, పీవైఎల్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు. శుక్రవారం యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం దేశ్ ముఖిలోని గురుకుల పాఠశాలలో పీడీఎస్‌యూ, పివైఎల్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) పోచంపల్లి పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ ఎన్నడూ లేనంతగా ఈ మధ్య కాలంలో గురుకుల విద్యార్థుల మరణాలు చూస్తున్నామన్నారు. వీటికి కారణం ఆయా గురుకులాల్లో సరైన వసతులు లేకపోవడమేనన్నారు. ఇంత మంది విద్యార్థులు మరనిస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ, సినిమా ఇండస్ట్రీ వైపుకి ప్రజల ద్యాసను మరలిస్తుందని, గురుకులాల్లో పరిస్థితులపై సర్వే సందర్భంగా దేశ్ ముఖి లోని గురుకుల పాఠశాలలో సర్వే చేసి అక్కడి సమస్యలు తెలుసుకున్నామని, హాస్టల్ కి వార్డెన్ లేక, టీచర్ యే వార్డెన్‌గా మారి, రెండు డ్యూటీలు చేస్తున్నాడని, నైట్ టైం గేట్ వాచ్ మాన్ లేకపోవడం, పాఠశాల



సమయం ఉదయం 7.30లకు ఉండడం వలన దూరం నుంచి వచ్చే ఉపాధ్యాయులు ఉదయం 5గంటలకే బయలుదేరి రావాల్సి వస్తుందని, చీకట్లో వారు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడే ఆక్సిడెంట్లో చనిపోయాడని, కాబట్టి పాఠశాల సమయం 9గంటలకు మార్చాలన్నారు. హైదరాబాద్ థియేటర్ లో చనిపోయిన ప్రాణానికి విలువ ఇస్తూనే, గురుకులాల్లో చనిపోతున్న చిన్నారుల ప్రాణాలకు కూడా ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లోని సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సీఎం క్యాంప్ ఆఫీస్ కి ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఈటీ టీచర్ శ్రీనివాసరావు, కుక్ మోతిలాల్, వాచ్ మాన్ సతీష్, వెంకటేశ్వర్లు, పోతగళ్ళ నరసింహ, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం రెడ్డి బావి గ్రామంలో చౌటుప్పల్ క్రైమ్ ఎస్ఐ యాదగిరి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు శుక్రవారం దొంగతనాలపై అవగాహన కలిగించారు. ప్రజలు దొంగతనాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, మొదలైన వాటి గురించి అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఎవరైనా అనుమానితులుగా భావిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ లైనా 1930, 100 స్థానిక చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి అన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు



చౌటుప్పల్..

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జెల్ల రమేశ్, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, లేడీ రిప్రజెంటేటీవ్ అల్లి స్వాతి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, రాధాకిషన్‌రావు, కానుగుల వెంకటయ్య పి.బిక్షమయ్య ఎమ్‌డి.ఖయ్యూమ్, చామట్ల జంగయ్య గర్దాసు రాఘవేందర్, పి.భరత్‌చంద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ్మ, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి: భారతదేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అకాల మరణం కాంగ్రెస్‌కి తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేరుకోవాలని భువనగిరి పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి అవేస్ చిస్తి, భువనగిరి మున్సిపల్ ఛైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ఎస్ యుఐ సేవాదళ్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాపేట: భారత మాజీ ప్రధాని నిరాడంబరుడు సంస్కరణల పితామహుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణంతో భారత సమాజానికి తీరని లోటని శుక్రవారం రాజంపేట మండలంలో గాంధీ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేరువేరుగా నివాళులర్పించారు.



రాజాపేట

సంస్కరణ వాదిగా ఆర్థిక మంత్రిగా దేశానికి అనేక రకాల సేవ చేశారని వక్తలు తెలిపారు. ఆయన మరణం యావత్తు భారతదేశానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, తిరుమలేశు, పెంటయ్య గౌడ్ ,ప్రవీణ్ ,భాస్కర్ గౌడ్, పాండు, బాలరాజు గౌడ్, కేదార్ గౌడ్, వీరేశం, సిద్ధులు విట్టల్ నాయక్, రాంజీ నాయక్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్‌కుమార్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విఠల్ నాయక్, రామ్ గళ్ళ శ్రీను, మేడిశెట్టి సురేందర్, నమిల కేదారి గౌడ్, రేగు సిద్ధులు అంకతి రమేష్, జూకంటి ప్రవీణ్, దూది వెంకటపురం సత్యనారాయణ, బేగంపేట బైరపా0డు, గొల్లన స్వామి, కళ్లెం పాండు, పుల్లంగారి పోచయ్య, బత్తెం శ్రీకాంత్, బిక్షపతి, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఆత్మకూరు ఎం :మన్మోహన్ సింగ్ మృతి దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి,నాయకులు పంజాల నరసయ్య, ముద్దసాని సిద్ధులు,నాగంలక్ష్మారెడ్డి,బత్తినిఉప్పలయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు, పోతగాని మల్లేశం, ఎలిమినేటి మురళి, కోరే మల్లేశం, స్వామి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని బస్సు జాత



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రేపు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు జాతను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ పిలుపునిచ్చారు. ఈనెల 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాతాను ఈ నెల 29న ఆలేరు పట్టణంకు చేరుకుంటున్న సందర్భంగా విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వడ్డేమాన్ బాలరాజు, సుంకరి విజయ, ఎస్ విజయ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన ఆలయ కమిటీ సభ్యులు



నవ తెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకలో ఇటీవల నూతనంగా శివాలయం, శ్రీ ఆంజనేయ స్వామీ ఆలయాల నూతన కమిటీ చైర్మెన్ ముద్దసాని లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు ముద్దసాని జయసింహారెడ్డి, ముద్దసాని మంజుల, జడిగ వెంకన్న, మొగిలిపాక పరశురాములు శుక్రవారం మొగిలి పాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆలయాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరడంతో గ్రామాన్ని, ఆలయాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ముద్దసాని రాం చెంద్రారెడ్డి, మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తి రెడ్డి, పబ్బు ఎల్లయ్య అంజిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం చాలా బాధాకరం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన నేతల్లో ఒకరని పేర్కొన్నారు. గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు రెండు పదవీ కాలాల్లో భారత ప్రధానమంత్రిగా విశిష్ట సేవలందించారని తెలిపారు. ప్రపంచ



నకిరేకల్..

ఆర్థిక సంక్షోభం సమయంలోనూ ఆయన ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టాయని తెలిపారు. అలాంటి మహనీయున్ని దేశం ఈరోజు కోల్పోయిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మెన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల మాధవ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చారిత్రాత్మకమైన ఎన్నో పథకాలు మన్మోహన్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుందని అలాగే విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం ఆధార్ కార్డు వివిధ పథకాల్లో లబ్దిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం వంటి విధానాలు ఆయన సర్కారే మొదటిసారిగా అమలు చేసిందని అన్నారు. డా మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరనిలోటన్నారు. మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు మామిడికాయల నాగయ్య, వంటేపాక యాదగిరి, చనగోని రాజశేఖర్ గౌడ్, పందిరి సతీష్, వంటేపాక నక్షత్, యూసుఫ్, గుండ్లపల్లి గౌతమ్ ,నల్లగొండ మహేష్, సురేష్, వంటేపాక శ్రీనివాస్, మాచర్ల సంపత్, నకిరేకంటి మధు, చేరుపల్లి సైదులు, సాయి, శేఖర్,మురళి, కిరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

భువనగిరి: లౌకికవాదం, ప్రజాస్వామ్యం మరియు భారతదేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వం పట్ల బలమైన నిబద్ధత కలిగిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి కొనియాడారు అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 1998 నుంచి 2004 వరకు రాజ్య సభలో ప్రతిపక్ష నాయకునిగా, 1991 నుంచి 1996 వరకు కేంద్ర ఆర్థిక మంత్రిగా పని చేశారు. 1985 నుంచి 1987 వరకు ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా, భారత రిజర్వు బ్యాంకు గవర్నరుగా 1982-85 మధ్య పని చేశారు. భారత దేశం తరపున అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ లో ఒకరుగా ఉన్నారు. రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా జనతా పార్టీ, కాంగ్రెస్, జనతా దళ్ ప్రభుత్వాల్లో ఆర్థిక శాఖలో అనేక హెూదాల్లో పని చేశారు. కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయం నుంచి అర్ధ శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. మన దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా పేరొందిన మన్మోహన్ సింగ్ అదే విధానాల వల్ల పేద, ధనిక తారతమ్యాలు పెరిగాయనే విమర్శను సైతం ఎదుర్కొన్నారు. 2004 నుండి 2009 మధ్యలో లెఫ్ట్ మరియు లౌకికవాద పార్టీల మద్దతుతో



చందూరు..

యూపిఏ-1 పేరిట ఆ తరువాత ఇంకో అయిదు సంవత్సరాలు యుపిఏ 2 ప్రభుత్వాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా నడిపారు. యూపిఏ-1 ప్రభుత్వ హయాంలో అనేక పురోగామి చట్టాలను తీసుకు వచ్చారు. 2005 లో గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2006 లో షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2007 లో తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2008లో అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం, 2009 లో పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం లాంటివి తీసుకొచ్చారు. మహిళలకు, పేద పిల్లలకు, వయో వృద్ధులకు, గిరిజనులకు, గ్రామీణ పేదల రక్షణకు, వారి అభివృద్ధి కోసం తెచ్చిన చట్టాలు నిర్వీర్యం కాకుండా వాటి అమలు కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఐలు భావిస్తున్నదన్నారు. మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం ప్రకటిస్తున్నది. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, పాల్వంచ జగతయ్య, తడక మోహన్, సహాయ కార్యదర్శిలు బొల్లెపల్లి కుమార్, శ్రీసా శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, బోడ్డు కిషన్, ఎండి నిహాల్ పాల్గొన్నారు.

చండూరు : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్కరణలను పరుగులు పెట్టించి దేశాన్ని ఆర్థికంగా గట్టెక్కించిన రాజనీతిజ్ఞుడని ఆయన సేవలు దేశానికి ఆదర్శం అని కాంగ్రెస్‌మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా మన్మోహన్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా, అంతకు ముందు ఆర్థికమంత్రిగా పని చేసిన మన్మోహన్ సింగ్‌ను భారత దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా కుడా చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, మంచుకొండ సంజయ్, నేర్లకంటి రవికుమార్, పన్నాల లింగయ్య, కల్లెట్ల మారయ్య కారింగు రామ్మూర్తి, కట్ట బిక్షం, సోము లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర :మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్కరణలను పరుగులు పెట్టించి దేశాన్ని ఆర్థికంగా గట్టెక్కించిన రాజనీతిజ్ఞుడని ఆయన సేవలు దేశానికి ఆదర్శం అని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఆయన మృతి దేశానికి, యావత్ ప్రపంచానికి తీరని లోటని నివాళులు అర్పించారు. ఆయన సంస్కరణలు దేశానికే ఆదర్శం అని కొనియాడారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్కరణలను పరుగులు పెట్టించి దేశాన్ని ఆర్థికంగా గట్టెక్కించిన రాజనీతిజ్ఞుడని ఆయన సేవలు దేశానికి ఆదర్శం అని హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ తర్వాత, ప్రధానిగా ఒక టర్మ్ పూర్తి చేసుకుని, రెండోసారి మళ్లీ ఎన్నికైన ఘనత మన్మోహన్ సింగ్‌కు దక్కుతుందని, ఆయన సంస్కరణలు దేశానికే ఆదర్శం అని కొనియాడారు.

మర్రిగూడ :భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ రెడ్డి,నున్సవత్ బిచ్చు నాయక్,జిల్లా బీసి సెల్ జనరల్ సెక్రెటరీ మాధగోని శ్రీనివాస్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేత వెంకటేష్,ప్యాక్స్ డైరెక్టర్ పగడాల లింగయ్య,గ్రామ శాఖ కురంపల్లి జంగయ్య,పొనుగోంటి శేఖర్,రాజునాయక్, పగడాల యాదయ్య, వెన్నమనేని పాపారావు ,కొత్త లొంకయ్య, కుమ్మరి లచ్చయ్య,లవంగి వెంకటయ్య, ఇతగోని ఉపేందర్,వడ్డే సైదులు,గ్యార వెంకటేష్,సిలవేరు యాదయ్య, గొట్టిముక్కల ప్రకాష్,పగిల్లా నీలాయ్య గ్యార యాదయ్య, మేతరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల దామరచర్ల లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలం వెంకన్న, సిద్దు నాయక్ ,నర్సింహారెడ్డి,నాగు నాయక్ ,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం నాడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టణ కేంద్రంలో శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, రేగట్టే నవీన్ రెడ్డి, చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో, శుక్రవారం కురుమేడు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో



చింతపల్లి

ఆర్థిక రంగ నిపుణుడి గా మన్మోహన్ సింగ్ తన మేధస్సును ప్రదర్శించారని కొనియాడారు. పీవీ మనసు గెలిచిన మన్మోహన్‌సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హరి నాయక్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్, గౌని జంగయ్య, రాటకొండ నరేంద్ర ప్రసాద్, గౌడ సంఘం జిల్లా నాయకులు అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల మల్లేష్ గౌడ్, కేతావత్ కిషన్ నాయక్, ఇబ్రహీం, గాదరి జంగయ్య, బాసు బాయ్, తావత్ శ్రీను నాయక్, నరసింహ నాయక్, శ్రీను నాయక్, నాయక్, బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్, జంగయ్య, ఏకరి వెంకటయ్య.. ఏకుల జంగయ్య తదితరులున్నారు.

రామన్నపేట:

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో శుక్రవారం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృధ్వి రాజ్, మహమ్మద్ నాసర్, జేల్లా వెంకటేశం, కొత్త పల్లి అబ్రహంకుమార్, ఎండి బషీర్ దౌల, పూస బాల నరసింహ, పెద్దగోని వెంకటేశం, మహమ్మద్ అక్రం, మోటే రమేష్, కోట సుధాకర్, సంగిశెట్టి సుదర్శన్, రావేటి రమేష్, రాపోలు రాజశేఖర్, గురుకు శివ, సంగిశెట్టి సుదర్శన్, మోటే మహేష్, మొహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ అజార్, రాజు, కక్కిరేణి రవీందర్, మీర్జా ఖదీర్ బేగ్, మహమ్మద్ జానీ, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికలకు సీపీఐ(ఎం) శ్రేణులు సిద్ధం కావాలి

- నిరంతరం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టులను గెలిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

త్వరలో రాబోయే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటెందుకు సీపీఐ(ఎం) కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక ఆ పార్టీ మండల కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోయే గ్రామపంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిస్వార్థంగా ప్రజల కోసం నిత్యం అనేక పోరాటాలు చేస్తూ గ్రామాల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వాలు అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటూ నికరంగా, నిజాయితీగా, అనునిత్యం సేవలందిస్తున్న సీపీఐ(ఎం) శ్రేణులను గెలిపిస్తే గ్రామాలు ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని ఆయన అన్నారు. గ్రామాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపు కోసం గ్రామ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, నాగటి ఉపేందర్, ఎండీ రషీద్, వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్ ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శిలు పులిబిక్షం, మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, నాగటి అంజయ్య, నోముల రమేష్, కూనూరు మల్లేశం, గుండాల ప్రసాద్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులకు నష్టం

- ప్రభుత్వం వేగంగా స్పందించకపోతే తీరని అనార్థాలు !

నవతెలంగాణ-రాజాపేట

విద్యాశాఖలో కొనసాగుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్షపై పాలకులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు, విద్యా వ్యవస్థకు నష్టం కలుగుతున్న ఈ దీక్షతో ఇప్పటికైనా స్పందన లేకపోతే తీర్చని నష్టాలు జరిగే ప్రమాదముంది. గత 18 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరవధిక దీక్షలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి వచ్చేలా ప్రజాస్వామ్యబద్ధంగా రోజుకొక వినూత్న రీతిలో తమ డిమాండ్లను వివరిస్తూ సమ్మె దీక్షను నిర్వహిస్తున్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని, ప్రతి ఉద్యోగికి పది లక్షల జీవిత బీమా ఆరోగ్య భీమా ఇవ్వాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.25 లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ విద్యాశాఖలో వెయిటేజీ కల్పించాలని, రి ఎంగేజ్ విధానం తొలగించాలని ప్రధాన డిమాండ్లతో వారు 18 రోజులుగా నిరవధిక నిరసన సమ్మె దీక్షను కొనసాగిస్తున్నారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షకు అన్ని పార్టీల నాయకులు ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు మద్దతు తెలుపుతున్నాయి. ఈ విషయం శాసనసభలో, శాసనమండలిలో పలువురు లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ మూడు వారాలు కావస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. విద్య వ్యవస్థలో అతి ముఖ్య ఘట్టమైన పరీక్షల సమయం సమీపిస్తున్న సందర్భంలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల విధుల బహిష్కరణ విద్యార్థులకుతీరని నష్టం కలిగించే ప్రమాదం ఉంది. విద్య వ్యవస్థలో ముఖ్యమైన పనులను చేపడుతూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు విద్యావ్యవస్థకు వెన్నెముకలా పని చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు కోరుతున్న న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్న భోజనం బిల్లులు, నెలవారి డాటా ఎంట్రీ, మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం వివరాల ఎంట్రీ, విద్యార్థుల వివరాలు, యు డైస్ ఎంట్రీ లాంటి అనేక ముఖ్యమైన పనులనుసర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపడతారు. విద్యావ్యవస్థలో అతి కీలకమైన పాత్ర పోషిస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు లేనిదే ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి ఉన్నప్పటికీ చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేయిస్తూ వారి డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల విద్యావ్యవస్థపై ప్రభుత్వానికి సదభిప్రాయం ఉందా లేదా అన్నట్లుగా అనుమానం వస్తుందని పలు పార్టీల నాయకులు వ్యక్తం చేస్తూ వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ న్యాయం జరిగే వరకూ వెంట ఉంటామని చెబుతున్నారు.

ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ను 40 కిలోమీటర్లకు మార్చాలి



- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌కు బాధితుల వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల ట్రిబుల్ ఆర్ భూనిర్వాసితులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్‌ని ఓఆర్ఆర్ నుండి 28 కి.మీ బదులుగా 40 కిలోమీటర్లకు మార్చాలని వినతిలో పేర్కొన్నట్టు ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వలన చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతుందని,హెచ్ఎండిఏ పరిధిలో గల ప్లాట్లు, ఇండ్లు కూడా నష్టపోతున్నామని, గతంలో మా భూములను రకాల గవర్నమెంట్ ప్రాజెక్టులకు కోసం కోల్పోయామని, ఇప్పుడు మళ్లీ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో ఉన్న భూమిని కోల్పోతున్నామని, తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డు మీద పడుతున్నామని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలో ప్రియాంక గాంధీ, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ట్రిబుల్ ఆర్ బాధిత రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, దక్షిణ భాగములాగా ఉత్తరభాగం కూడా 40 కిలోమీటర్ల కు మార్చాలని అన్నారు. అలైన్మెంట్ గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి అలైన్మెంట్ ని మార్చే విధంగా చూస్తానని లక్ష్మణ్ హామీ ఇచ్చారని ధ్మామోదర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితుల ఐక్యవేదిక సభ్యుల్లు నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దబ్బటి రాములు గౌడ్, చింతల ప్రభాకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి,ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, జాల నరసింహ యాదవ్, జాల వెంకటేష్ యాదవ్, గుండెబోయిన గాలయ్య యాదవ్,సంద గళ్ళ మల్లేష్ గౌడ్, వేణు యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట రైల్వేస్టేషన్లో అన్నిరైలు ఆపాలి

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట రైల్వే స్టేషన్ లో కరోనాకు ముందులాగా అన్ని రైలు ప్రయాణికుల సౌకర్యార్థం ఆపాలని రామన్నపేట మండలానికి చెందిన ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు శుక్రవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ రామన్నపేటలో డెమో, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, పల్నాడు రైళ్లను ఆపాలని వారు కోరారు. గతంలో 9 రైళ్ల ఆగేవని వారన్నారు. ఈ రైలు ఆపకపోవడం మూలంగా విద్యార్థులు ప్రయాణికులు ఉద్యోగులు చాలా ఇబ్బందులు జరుగుతున్నారని వారు అన్నారు. సకాలంలో చేరుకోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలోదామెర అంజయ్య, బండారపు కృష్ణ, రేవల్లి విజయ్ కుమార్, మల్లేష్, శ్రీకాంత్, నారాయణ, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి దంపతులు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణానికి చెందిన, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ మధాని ఫిలిప్స్ కుమారుని వివాహ మహెూత్సవ వేడుకలలో శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. వివాహ మహెూత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ ఎం.మల్లేష్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, పిఎసిఎస్ డైరెక్టర్లు బీసా కృష్ణంరాజు, కుల సిద్దులు, బింగి రవి, వెంకట పాపిరెడ్డి కుళ్ళ సిద్దులు, అయిలి కృష్ణ, యాదగిరి కామిటికారి శ్రీను, ఆర్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నాణ్యత నవ్వుల పాలు.. ప్రమాదకరంగా గుంత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని భువనగిరి-చిట్యాల రోడ్డులో నిర్మాణమైన డివైడర్‌తో కూడిన నూతన రోడ్డులో రైల్వే స్టేషన్ దారి వద్ద కల్వర్టు కృంగిపోయి గొయ్యి ఏర్పడి ప్రమాదంగా మారింది. దీంతో నాణ్యత నవ్వుల పాలు అయిందని చెప్పక తప్పదు. వేగంగా వచ్చి గుంతను గమనించని పక్షంలో ప్రమాదం జరగక తప్పదు. ప్రాణ నష్టము, శతఘాత్రులుగా మరి ప్రమాదాలు కనిపిస్తున్నాయి. అధికారులు వేగంగా స్పందించి చర్యలు తీసుకొని పక్షంలో వాహనదారులు, ప్రయాణికులు మూల్యం చెల్లించక తప్పదని పట్టణవాసులు బలంగా వ్యక్తం చేస్తున్నారు.

ఈనెల 30న రక్తదానం చేయండి

నవతెలంగాణ-రామన్నపేట

మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో గురు హాస్పిటల్ సహకారంతో ఈనెల 30న మండల కేంద్రంలోని గురు హాస్పిటల్ ఆవరణలో రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని గురు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కళ్లెం సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటి, (యాభై) 50 కిలోల బరువు ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్త దానం చెయ్యడం వలన కలిగే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని, క్యాన్సర్, హార్ట్‌ఎటాక్ వంటివి రావని అని తెలిపారు మండల పరిధిలోని యువతీ, యువకులు రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృదేవోభవ పితృదేవోభవ వ్యవస్థాపకుడు కురుమేటి నవీన్, నోముల యాదగిరి, వేముల సైదులు, అక్కెనపల్లి సైదులు, మేడి యాదయ్య, మేడి రాజు, కళ్లెం వినయ్, అప్పం సురేందర్, సాపిడి రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-రామన్నపేట

గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రెండు రోజుల టోకెన్ సమ్మెను స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆయన ప్రారంభించి, అనంతరం కల్లూరి మల్లేశం మాట్లాడుతూ గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాలను కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేసి, పదవీ విరమణ రూ.10 లక్షల సౌకర్యం కల్పించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బహుళ పని విధానం గ్రామపంచాయతీ కార్మికులకు అతి ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మెడపై ఉరితాడులా మారిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 9500 కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తుంటే ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన పదవీకాలం గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగ సోములు, గ్రామ పంచాయతీ ఎంఎస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, మండల అధ్యక్షులు గాదె ఏల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, మహిళా కోకన్వీనర్ మంచాల రేణుక, ఉప్పునూతల నరసింహ, ముక్కుర్తి లక్ష్మమ్మ, భాష బోయిన మత్స్యగిరి, జింక లక్ష్మమ్మ, బొడ్డు సాలయ్య, గాదె యాదయ్య, కొమ్ము కవిత, కాడే యాదమ్మ, బూడిది ముత్తయ్య, చిత్ర కంటి శోభ, కొమ్ము సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పగటి వేషధారులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పగటి వేషాదారులకు ,సంఘం తరఫున 11,116 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పో రెడ్డి శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య, కోశాధికారి పత్తి రాములు, ఎలగల స్వామి, పగడాల రాంబాబు, మణికొండ బాలరాజు, ఎలగల వెంకటేష్, ఆకుల శేఖర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

రవినాయక్ మృత దేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం యావపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాడావత్ రవి నాయక్ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుదే బాల నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, కట్ట శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిబావిలో దొంగలు హల్చల్



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామంలో దొంగలు హల్చల్ చేశారు. గురువారం గ్రామానికి చెందిన నందగిరి సురేష్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి రూ.10 వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ గ్రామంలో గత ఆరు నెలల నుంచి పలు ఇళ్లల్లో చోరీలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న క్రైమ్ ఎస్ఐ యాదగిరి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీలు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరిని కోరారు.

పస్తులుంటున్నాం... వేతనాలివ్వండి సారూ..

- పంచాయతీ కార్మికులకు ఐదారు నెలలుగా అందని వేతనాలు
- ఇబ్బందుల్లో కార్మికులు
- సమ్మెబాట పట్టిన కార్మికులు

నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా ఆ గ్రామ పంచాయతీల్లో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులు 128 మంది మల్టీపర్పస్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి కార్మికునికీ నెలకు నైజ9500 జీతం చొప్పున ప్రతినెల మొదటి వారంలోపు జీతం చెల్లించాల్సి ఉంటుంది . కానీ గత 5,6 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది . కార్మికులు తమ కుటుంబ అవసరాల కోసం వడ్డీ వ్యాపారస్తుల వద్ద అప్పులు తెచ్చుకుని జీవనం నెట్టుకొస్తున్నామని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణ విడుదల చేయాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరుకుంటున్నారు . లేనిపక్షంలో తమ తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని గ్రామపంచాయతీ కార్మికులు హెచ్చరిస్తున్నారు.

పంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు 60 లక్షలు ...

మునుగోడు మండలంలో 27 గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులు 128 నెల కు ప్రతి కార్మికుడికి 9,500 చొప్పున వేతనం చెల్లించాలి . కానీ కార్మికులకు ప్రతినెల వేతనం చెల్లించకుండా నాలుగు నెలలకు ఒకసారి , ఆరు నెలలకు ఒకసారి జీతాలను చెల్లించడంతో గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు లక్షలలో పెండింగ్ ఉంటున్నాయి . గత నాలుగు నుండి 6 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు, చెల్లించకపోవడంతో మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు సుమారు రూ.60 లక్షలకు పైగా పెండింగ్ లో ఉన్నాయి . పెండింగ్లో ఉన్న వేతనాలు ఎప్పుడొస్తాయోనని ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపరించింది . పలుమార్లు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నాలు చేసినా, వినతి పత్రాలు అందజేసినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం కనిపించడంలేదు. దీంతో గ్యతంతరం లేని పరిస్థితిలో టోకెన్ సమ్మె చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

> పల్లె అయినా.. పట్టణమైన స్వచ్ఛంగా ఉండాలంటే పంచాయతీ కార్మికులు పనిచేయాల్సిందే. లేకుంటే వీధులన్నీ చెత్తాచెదారంతో కంపుకొడ్తాయి. కార్మికులు ప్రతి రోజు వీధులను,మురికి కాలువలను శుభ్రం చేసి ప్రజలను అనారోగ్య బారిన పడకుండా పరిశుభ్రతతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారు. కష్టపడి పనిచేస్తే వచ్చే జీతంతో కుటుంబ అవసరాలు తీర్చుకునేందుకు ఉపయోగపడాల్సి ఉండగా ఐదారు నెలలుగా అందకపోవడంతో అవస్థలు పడుతూ ఆర్థాకలితో అలమటిస్తున్నారు.

పంచాయతీ కార్మికుల ప్రధాన డిమాండ్లు

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి. రెండవ పిఆర్సి పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి , జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను చెల్లించాలి. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి , గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మిట్ చేయాలి. బిల్ కలెక్టర్ , కారోబార్ లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలి. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి , ప్రమాద బీమా , రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి. గ్రామపంచాయతీ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ , పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి , గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలి. ఆన్లైన్లో పేరు నమోదు కాని గ్రామపంచాయతీ



కార్మికుల పేర్లను ఆన్లైన్లో పేరు నమోదు చేసి వారికి కూడా వేతనాలను చెల్లించాలి. ఇందిరమ్మ ఇండ్లకు గ్రామపంచాయతీ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. చనిపోయిన ,అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలి .ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి



విధానాన్ని రద్దు చేయాలి ఎర్రగొని లింగయ్య ఇప్పర్తి గ్రామపంచాయతీ కారోబార్

జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి , గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మిట్ చేయాలి. రెండవ పిఆర్సిపరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి , జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను చెల్లించాలి.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి



వరికుప్పల ముత్యాలు, సీఐటీయూ మండల కన్వీనర్ మునుగోడు

రెక్కడితే తప్ప డొక్కా నిండని నిరుపేద గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల చెల్లించాల్సిన జీతాలు నెల నెల చెల్లించకపోవడంతో గత నాలుగు నెలలుగా పస్తులతో గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తాం .

జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం



కార్మికుడు వంపు యాదయ్య ,రావి గూడెం

5 నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నాం .నెల అంత కష్టపడితే వచ్చే 9,500 వేల జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ,కానీ ప్రస్తుతం 5 నెలలుగా జీతాలు రాకపోవడంతో పూట గడవడం కూడా కష్టంగా మారింది .

నెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి



కార్మికురాలు పేన్ పెద్దమ్మ ,మునుగోడు

నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ అవసరాల కోసం చేతిలో చిల్లిగవ్వ లేక ఇబ్బందులు పడుతున్నాం. రూ. 9,500 వేల జీతం ప్రతి నెలా మొదటి వారంలో ఇవ్వాలి

సిమెంట్ పరిశ్రమ రద్దు ప్రకటించే వరకు పనులు చేయొద్దు

- పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లల పెంటయ్య, కో కన్వీనర్ ఎండి.రెహాన్



నవతెలంగాణ-రామన్నపేట

అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత ప్రాంతంలో భారీ యంత్రాలతో పనులు చేస్తే సహించేది లేదని ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని పెట్టడం లేదని, ఆ ప్రతిపాదనను విరమించుకున్నామని ప్రకటించిన తర్వాతే లాజిస్టిక్ పార్కు కోసం పనులు చేపట్టాలని పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో కన్వీనర్ ఎండి రెహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం పరిశ్రమ ప్రతిపాదిత స్థలంలో భారీ యంత్రాలతో పనులు చేయడానికి ప్రయత్నిస్తున్న సిబ్బందిని స్థానిక ప్రజలు, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు వెళ్లి అడ్డుకొని వాహనాలను బయటకు పంపించి, యంత్రాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పాలని ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా ప్రజలందరూ 100శాతం ప్రజలు సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టొద్దని ముక్తకంఠంతో అభిప్రాయాన్ని తెలిపి రెండు నెలలు గడిచిన ఇప్పటికి ప్రభుత్వం గానీ, ఫ్యాక్టరీ యజమానులు కానీ ఏ విధమైన ప్రకటన చేయకుండా గుట్టు చప్పుడు కాకుండా భారీ యంత్రాలతో పనులు ప్రారంభించాలని చూస్తున్నదని వారు ఆరోపించారు. ప్రజలకు తెలియకుండా పనులను ప్రారంభిస్తే సహించేది లేదని వారి హెచ్చరించారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే కాలుష్య పరిశ్రమను నెలకొల్పితే రామన్నపేట మరో లగచర్ల లాగా ప్రజా పోరాటానికి సన్నద్ధం కాక తప్పదని వారన్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి గుట్టు చప్పుడు కాకుండా పనులు కొనసాగిస్తూ యంత్రాలను దింపడం ఎంతవరకు సరైనదన్నారు. లాజిస్టిక్ పార్క్ పేరుతో అంబుజా సిమెంట్ పరిశ్రమ పనులు ప్రారంభిస్తే ప్రజలు తిరగబడతారని వారు అన్నారు. లాజిస్టిక్ పార్కు కూడా అనుమతి తీసుకొని కట్టాలని ఎలాంటి అనుమతులు లేకుండా పనులు ప్రారంభించకూడదని వారు సూచించారు. అనంతరం పోలీసులు ఆందోళనకారులకు, పర్యావరణ పరిరక్షణ వేదిక సభ్యులకు సర్ది చెప్పి వాహనాలను బయటికి పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బలగూరి అంజయ్య, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గొరిగే సోములు, ఎండి రషీద్, మునికుంట్ల లెనిన్, పులిబిక్షం, శానకొండ వెంకటేశ్వర్లు, బుర్ర శ్రీశైలం, రేపాక లింగస్వామి, మోటె నరేష్, పుట్టల ఉదయ్ కుమార్, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-తుర్కపల్లి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాలడ భాస్కర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దానవత్ శంకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ఏజాజ్, కొండ్రాజు వెంకటేశ్వర రాజు, నీలం పద్మ, ముదిగొండ శ్రీకాంత్, ఎంఎస్ విజయ్ కుమార్, ఎండీ జైనొద్దీన్, నీలం వెంకట స్వామి, ఎగ్గిడి శ్రీశైలం, బండి నాగయ్య, పోరళ్ళ సతీష్, ఆలేటి అనిల్, మన్నే సంతోష్, మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, శికలం శ్రీనివాస్, కుళ్ళ నర్సింహాలు, కాసుల భాస్కర్, నరేష్, సుధాకర్, మల్లేష్, ప్రకాష్ రాజు, శ్రీను, క్రాంతి, ఎండి బాబా పాల్గొన్నారు.

మోటకొండూరు:తెలుగు దేశం పార్టీ అద్వర్యంలో మండల కేంద్రములో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు అనంతుల నర్సిరెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రదాని మన్మోహన్ సింగ్ మరణం యవత్ దేశాన్ని కలచివేసిందని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రజల జీవనాన్ని మెరుగు పరచడం కోసం ఆయన ఎంతో కృషి చేశారని నాటి పీవి నరసింహా రావు కాలంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టినారని దేశంలో అత్యంత కీలకమైన ప్రాజెక్టులను ఆయన హయాం లోనే ప్రారంభించారన్నారు. ఈ కార్య క్రమంలో మంగ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం అంజయ్య బొట్ల మంగపతి, తండ నారాయణ, రాములు, ఎం డి గాలిబ్, గడ్డం వెంకటేష్, గడ్డం నర్మద , గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : లౌకికవాదం, ప్రజాస్వామ్యంభారతదేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వం పట్ల బలమైన నిబద్ధత కలిగిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కొనియాడారు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కసుబ శ్రీనివాసరావు గారు, పంజాల రామాంజనేయులు, శ్యామ్ గౌడ్, జహంగీర్ ,నరసింహ, శ్రీనివాస్ యాదవ్, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- ఇద్దరికి తీవ్రగాయాలు

నవతెలంగాణ - భువనగిరి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి 8గంటల ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ చంపాపేట్ కు చెందిన బైగళ్ల జగన్, తన భార్య పావని (30), అతని మూడేండ్ల కుమారుడు కన్నయ్యతో కలిసి బైకుపై యాదాద్రి ఆలయ దర్శనానికి వచ్చారు. దర్శనం ముగించుకుని యునికార్న్ బైక్‌పై హైదరాబాద్ వైపు వెళ్తున్నారు. పట్టణంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని లారీ బైక్‌ను వెనుక వైపు నుండి ఢీకొట్టింది. దీంతో పావని అక్కడికక్కడే మృతిచెందింది. కుమారునికి తీవ్రగాయాలయ్యాయి. జగన్‌కు గాయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



రైతు భరోసా అమలు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఏక కాలంలో రైతు భరోసా అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.గత ప్రభుత్వం పట్ట ఉన్న ప్రతి రైతుకు 5 వేలు రైతు బంధు పేరిట అమలు చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు భరోసా ఎకరాకు 7,500 రూపాయలు ఇస్తామని ప్రకటించి వానాకాలం, యాసంగి సీజన్లకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్ర పడుతున్నారని తెలిపారు. వెంటనే రెండు సీజన్లకు కలిపి ఒకే విడతలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు.ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా ఎకరానికి 7500 రూపాయల చొప్పున రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ.15 వేల భూమి పట్టా ఉన్న ప్రతి రైతుకు వెంటనే అకౌంట్ లో రైతు భరోసా నిధులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన, మండల నాయకులు పతాని శ్రీను, అయితగాని విష్ణు, పుట్ట సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి

- రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలి
- రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్



నవతెలంగాణ - భువనగిరి

రైతురుణమాఫీ పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణం లోనిసుందరయ్య భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇటీవల 3 వేల కోట్లు రైతుల రుణ మాఫీ కోసం విడుదల చేసినట్లు ఆర్భాటంగా ప్రకటించారని ,బ్యాంక్ అధికారుల వద్దకు వెళితే రైతుల పేర్లు పంపించలేదని తెలిపారు. డబ్బులు జమకాలేదని చెబుతున్నారని 3 లక్షలమంది రైతులకు లబ్ది కలిగే విషయంలో ప్రభుత్వం వెంటనే డబ్బులు ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. 42 లక్షల మంది రైతులకు రుణ మాఫీ కి 31 వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా 3 విడతల్లో రూ. 18 వేలకోట్ల తో 22లక్షల రైతులకు మాఫీ కాగా ముఖ్యమంత్రి ప్రకటించింది 3 వేల కోట్లలో 3 లక్ష మందికి రుణ మాఫీ అయితే రూ10 వేల కోట్లు నిధులు విడుదల చేసి 17 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యాని పెస్టో లో ప్రకటించిన విధంగా ఎకరానికి ఏడాదికి 15 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికే 2 పంటలు గడిచిపోయిన రైతు భరోసా అందించలేదనివెంటనే ముఖ్యమంత్రి రైతు భరోసా ఏకరానికి15 వేలు పంట సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు 15 వేలు ఎక రాని కి ఇస్తానన్నమాట నిల బెట్టకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటి రెడ్డి చంద్రారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ యాది రెడ్డి. జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి,మచ్చ భాస్కర్. జిట్ట అంజి రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బీసీ నేత జూకంటి

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రంలోని లక్ష్మీ కమ్యూనికేషన్స్ అండ్ ఇంటర్నెట్ సెంటర్ ప్రొప్రైటర్ జన్నె బాలరాజు రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని స్వామీ వివేకానంద కూడలిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు వస్పరి సుధాకర్, మీస బాల మల్లయ్య చీర మహిపాల్, బాల్దా సిద్ధులు రేగు సిద్దులు, మాయ కోటి రాజు, బైర పాండు, ఎమ్మ బీరప్ప, ఎమ్మ శ్రీను, దయ్యాల శ్రీను, శివ, చేట్యాకి కుమార్, బోడ పట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలోనినీలాయిగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నీలయగూడెం గ్రామ శివారులోబొగాధి రామిరెడ్డి కొట్టం వద్ద పేకాట ఆడుతున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి నలుగురు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ. 20,560 నగదు ,నాలుగు స్మార్ట్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్, 104 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమదు చేసినట్టు తెలిపారు.